# క్షమాపణ

"డాక్టరు రాంబాబు"

GOWTHAMI ... LIBRARY ... RAJAHMUNDRY

---

నేవసుకొంటూనేఉన్నాను—మా సీతాపతి ఏదో అఘాయిత్యం చేస్తాడని. మావాడి బుద్ధిని గూర్చి అంత శంకించను కాని, ఏళ్ళు పైబడ్డా కొద్దీ పెద్దవాళ్ళమాట లక్ష్యంచేయకుండా విశృంఖల విహారిలా తిరుగుతున్నాడు. "అలా తిరగకపోతే పెళ్ళిచేసుకోరా నాయనా! నీ దుస్థితి మీనాన్న గ్రహించేటట్టు నేచేస్తాను." అన్నాను ఒకనాటి దీపాలుపెట్టేవేళలో. ఇదివరకు అలా అనిపించుకొనడం అలవాటే కనుక, అతనికేం కోపం రాలేదు. ఎంతో బుద్ధిమంతుడులాగా వివాహజీవితంలోవి కష్టాలు అడిగి తెలుసుకొన్నాడు. అతనికి వివాహం వెంటనే చేయడం అప్పటి నా ఆశయం కనుక; ఆకష్టాలు ప్రియ భార్యా ముఖారవిందం చూడగానే పటాపంచలగుతుంటాయనికూడా చెప్పాను.

అప్పటికతను వెళ్ళిపోయి తెల్లవారి నావద్దకు వచ్చాడు. "క్షమించు బ్రదర్! ఒక్కవిషయం నా హృదయం విప్పి చెబుతున్నాను. రాత్రి నువ్వా సంగతులు చెబుతుండగా అప్పుడే వెళ్ళి పెళ్ళిచేసేసుకోవాలనిపించింది. ఇంటికి వెడుతుండగా మన సత్యం చెల్లెలు వరలక్ష్మి గుమ్మంలోనుంచుంది. సాహసంచేసి—" అలా ఊరికేనుంచున్నావేం?" అన్నాను. నా అభిప్రాయం గ్రహించి సమాధానంగా ఏమన్నా చెప్పిందోలేదో; భయంతో నాచెవులు హోరెత్తిపోయాయి. బాంబులు పడ్డట్టయి కళ్ళు గజిబిజిలాడాయి. అక్కడే కూలబడినట్టయింది. కాళ్ళకీయిచ్చిన మరబొమ్మ కాళ్ళయిపోయాయి.

"ఇంటికివెళ్ళేసరికి మానాన్న తీరిగ్గా పడక కుర్చీలో కూచునున్నాడు. నావంక తీవ్రంగా—చూడ్డంలో అప్పుడే నా అపరాధం తెలిసిపోయిందేమో అనుకొని భయపడ్డాను. "ఎక్కడికిపోయావురా?" అన్నాడు. ఆరుతున్న మంచుమటలు మళ్ళా మొలకలెత్తాయి. నేమాటలాడలేదు. మంచంమీద కూర్చున్నాను.

"ఆ దుబ్బుతలతోటి, చినిగిన బట్టలతోటే సత్యం గుమ్మంలోంచి వచ్చావా? నువ్విలా అదుపు ఆజ్ఞలేకుండా తిరిగి నీకు పెళ్ళిచేసే కర్మ నాకు కల్గించవేమిటిరా? ఇకమంచయినా బుద్ధిగా తిరుగు....ఇంతకుముందే ఆ సత్యం, అతనితల్లీ వరలక్ష్మిని నీకిస్తామనివచ్చారు. మావాడికేం పెళ్ళి తొందరలేదండి! అన్నాను. దొరగారి ఇంట్లో ఉంటేగా—" అని కేకలు వేశాడు.

"నాభయం రెట్టింపయి, తగ్గి, మళ్ళా హెచ్చింది. నాకు పెళ్ళి తొందరలేదని మావాళ్ళు సంబంధాన్ని తిరుగగొట్టాడంట. రాత్రి వరలక్ష్మిని పలకరించినందుకు ఇది జరిగినందుకు మతిపోయింది. ఇప్పుడు ఆ సంబంధం తప్పిపోదు కదా?" అన్నాడు ఆదుర్దాతో.

"ఆ బెంగేమీ పెట్టుకోకు. పెద్దవాళ్ళు కట్నాలకోసం మగపిల్లలకు పెళ్ళి తొందరలేదని బెట్టు సరిచేస్తారు. అయితే ఒరే! నీసాహసమంటా—భార్య కాబోతుందని తెలియకపోయినా అంత సాహసంతో పలకరిస్తావుటరా!" అన్నాను. అతని సాహసాకి ఆశ్చర్యపడుతూ.

"అందుకు క్షమాపణగా వరలక్ష్మిని తప్పక పెళ్ళిచేసుకొంటాను బ్రదర్!" అన్నాడు సీతాపతి.


## అజ్ఞాతపాండవము

దొరతనమువారిచే పఠనీయగ్రంధముగా అంగీకరింపబడినది. ప్రతి—కి రు 0–10–0

## సహాదేవ పశుచికిత్స

(తాత్పర్యసహితము)

పశువులకు గలుగు సకలవ్యాధులకు చికిత్సలు తేట తెల్లము తెలుపబడినవి. ప్రతి 1—కి 0–2–0

## ఐరోపాఖండ యుద్ధ చరిత్రము

భూగోళచిత్ర భావపట సహితము.

1—వ భాగం 0–8–0

2—వ భాగం 0–12–0

## సోదర ప్రేమలేక మాధవరావు

నీతిదాయకమగు నవల.

దొరతనమువారిచే పాఠశాలలకు అంగీకరింపబడినది.

ప్రతి 1—కి 0–10–0

## ఆనందబోధిని ఆఫీస్,

సౌకారుపేట, మదరాసు.

కామశాస్త్రములు—అంతఃపురకాంతలు.

కామశాస్త్రములను పూర్వము అంతఃపురకాంతలు కూడా పఠించేవారు. అటువంటి అవసరగ్రంధములు నేడు అందరును చదువుటకు అవకాశమేర్పడినది. సచిత్రములతో సులభశైలిని వ్రాయబడిన రసవత్తర శాస్త్రగ్రంధములు.

| | |
|---|---|
| సతీపతి కుతూహల రహస్యములు | వెల రు. 2–0–0 |
| మన్మధ సామ్రాజ్యము | వెల రు. 0–12–0 |
| పడకటింటి రహస్యములు | వెల రు. 0–12–0 |
| పడకటింటి ముచ్చటలు | వెల రు. 0–12–0 |
| శరీరమర్మశాస్త్రము | వెల రు. 1–4–0 |

(పోస్టు ఖర్చులు ప్రత్యేకము)

## ఆర్యా బుక్ డిపో,

సౌకారుపేట, మదరాసు.